# జీవన శిల్పం

## మధురాంతకం రాజారాం

**పల్లెలో పొలం, పట్నంలో ఇంటి జాగా. దేన్ని అమ్ముకోవాలి - అన్నది నా కెదురైన సంధ్యాసమస్య. పొలం పిత్రార్జితం. ఇంటి జాగా స్వార్జితం. పల్లెకూ, పట్నానికి మధ్యస్థంగా ఉన్న చిన్న బస్తీలో మేస్టారు గిరీ వెలిగిరీ పిత్రార్జితాన్ని ధారపోసుకోకుండా, అదనంగా పట్నంలో కొంత ఆస్తిని సంపాదించగలిగినందుకు మీరు న న్నెంతైనా అభినందించవచ్చు. కానీ ఏం లాభం?**

పులి మీద పుట్రలాగా పదవీ విరమణ చేసేనాటికి నాకు పెళ్లి కెదిగిన కూతుళ్లు ఇద్ద రుండిపోయారు. గ్రాట్యుటీ మొత్తం, ప్రావిడెంటు ఫండు, కమ్యూటేమెంట్ డబ్బు వగైరా బాపతు లన్నీ కలిపి ఎట్లాగో ఓ అమ్మాయిని అత్త వారింటికి సాగనంప గలిగాను. వయసును బట్టి చిన్నదే అయినా, ఆఖరు పిల్ల పెళ్లయిన అమ్మాయికి పెద్దక్కలా ఉంటుంది. అట్టే ఆలస్యం చెయ్యడానికి లేదు. అర్జంటుగా ఆ శుభ కార్యం ముగించాలి. ఎలా? చెప్పాను గదండీ! ఉన్న స్థిరాస్తుల్లో ఏదో ఒకటి అమ్మకానికి పెట్టక తప్పడంలేదు.

పెళ్లి రోడ్డుపైన నిల్చున్నాను. దక్షిణంగా యాభై కిలోమీటర్లు వెళ్తే పట్నంలో దిగొచ్చు. ఉత్తరంగా ఎనిమిది కిలోమీటర్లలోనే పల్లెటూరు. సమీపమైతే కావచ్చు గానీ, పల్లెలో కాలం నత్త నడక నడుస్తుంది. ఏ నిర్ణయమూ ఒక పట్టాన తేలదు. పట్నంలో అలా కాదు. అక్కడి కార్య సరళి పరుగుపందెమే. అమీ తుమీ ఇట్టే తేలిపోతుంది. పైగా పట్నంలో నైతే వడ్డీ కంపెనీలనీ, బ్యాంకులనీ, పాన్ బ్రోకర్లనీ, చిట్‌ఫండ్లనీ - ఇలా ఎన్నో విధాలుగా లక్ష్మీదేవి కాలి అందెల, కరకంకణాల గలగ గలలు వినిపిస్తూనే ఉంటాయి. పల్లెల్లో ఏ ముంటుంది అజ్ఞానం, యాతన, దరిద్రంలాంటివి తప్ప!

కానీ పట్నంలో దిగేటప్పటికి అసలైన ఇబ్బంది ఏమిటో తెలు సొచ్చింది. ఏ పని చేయాలన్నా దాని కొక పద్ధతి ఉంటుంది. మరైతే ఇంటి స్థలం అమ్ముకోవడం ఎలాగ? కొన్నప్పటి సంగ తేమిటని ఎవరైనా అడగొచ్చు. అప్పుడైనా డబ్బు ముట్టజెప్పడం మాత్రమే నాకు తెలుసు. ఒక స్నేహితుడు మధ్యవర్తిగా ఉండి రిజిస్ట్రేషన్ చేయించి కాగితాలు నా చేత బెట్టాడు. కొనుగోలులో తోడ్పడినవాడు అమ్మకంలో కూడా సాయపడాలన్న ఇంగితం లేకుండా ఆ స్నేహితుడు పదేళ్ల కిందట కళ్లు మూశాడు. మ రిప్పు డేం చేయాలి? ఏ బేరసారంలోనైనా కొన్ని మెళకువ లుంటాయి. దాని కంటూ ఒక పరిభాష క్కూడా ఉంటుంది. ఇవన్నీ తెలియకుండా వ్యవహా రంలో దిగడం లోతు తెలియకుండా నీటిలో దిగడమే కదా!

ఆ క్లిష్ట ఘట్టంలో నా బుర్రలో ఓ మెరుపు మెరిసింది. క్రమక్రమంగా ఆ మెరుపు





ఒక ఆకృతిగా రూపుదాల్చింది.

ఆ ఆకృతి పేరు శ్రీమన్నారాయణ.

హైస్కూల్లో నా దగ్గర చదువుకున్న విద్యార్థిగా శ్రీమన్నా రాయణను వరిచయం చేయడం వల్ల అతడికి ఒరిగే దేమీ ఉండదు. ఎందుకంటే చదువుకున్న రోజుల్లో అతడు అనలు సినలు నగటు విద్యార్థే! నిర్రావస్థలో ఉన్న అతడి నహజ గుణా లన్నీ మేలుకోవడం, వికసించడం, వతాక స్థాయిని అందుకోవడం - ఇదంతా 'చదువుల కూవం' నుంచి అతడు బయటవడిన తర్వాత మాత్రమే! లోకానికి నంబంధించిన అత్యంత ప్రయోజనాత్మక కోర్సుల్లో అతడు ఆరితేరిపోయాడని తెలుసుకున్నాక అతడి శిష్యత్వం ముందు నా గురుత్వం వెలవెలపోతూ వచ్చింది.

హైస్కూలు దాటుకున్న తర్వాత దాదాపు వదిహేనేళ్ళకు అతడు లోకల్ ఫండు ఆడిటరుగా కంబాలమిట్టలో కాలు మోపాడు. నా శిష్యుడి కొకడికి నీతికి గీటురాయి లాంటి ఉద్యోగం దొరికినందుకు నే నెంతగానో మురిసిపోయాను. ఆ నంబరంలో నేను తలమునకలై ఉండగా స్థానిక వంచాయతీ ఆఫీసు గుమాస్తా నన్ను కవ్వించి ముగ్గులోకి దించేశాడు.

"చూడం డయ్యగారూ! మా ఆఫీసు వ్యవహారా లన్నీ పైకి వటారంగానూ, లోన లొటారంగానూ ఉంటాయని మీ అభిప్రాయం. నిజమే, ఒవ్వుకుంటాను. కొన్ని వివరాలు నమోదై ఉండవు. నమోదైన వాటిలో కొన్నింటికి వోచ ర్లుండవు. కొన్ని వన్లు కాగితం పైన మాత్రమే పూర్తయి ఉంటాయి. ఫీల్డ్ వర్క్ ఒక్క అడుగైనా ముందుకు సాగి ఉండదు. మీ శిష్యుడు నిప్పుతునకలాంటి వా డనీ, అతడి దగ్గర మా పితలాటకాలు సాగవనీ మీ రంటున్నారు. అయితే ఎలాంటి నిప్పు తునకనైనా తున్సు మనిపించే మంత్రజలం మా దగ్గ రుందని మరిచిపోతున్నారు."

"ఆ వని మీ తరం కాదు" అని నేను ఘోషించాను.

"ఎంత వందెం?" నవాలు విసిరాడు రామలింగం.

"ఎంతైనా నరే!" అన్నాను పెట్రేగిపోయి.

"ఎంతో ఎందుకులెండి! వంద రూపాయలే ననుకుందాం" అన్నాడు రామలింగం అప్పటికి నా పైన ఏమిటో దయతలచినట్టు.

అయితే ఉపాధ్యాయుడిగా నా కంతటి ఆత్మ విశ్వానం తలకు మించిన బరువని తేలిపోయింది. నా అదృష్టం బాగుండి రామలింగం వంద రూపాయ లనబట్టి నరిపోయింది గానీ, వెయ్యి రూపాయ లని ఉంటే నా గతేమైపోయి ఉండేదో! అప్పట్లో వెయ్యి రూపాయ లంటే నా రెండు నెలల జీతంతో నమానం!

తాబేలు తన తలను డిప్పలోనే దాచుకున్నట్టు ఆడిటరు తన ఆరోవణల్ని తనలోనే నిక్షేపించుకోడానికి ఆ మాత్రం డబ్బు నరిపోయిందట! ఫైల్లో నోట్లు పెట్టి రామలింగం గదిలో నుంచి ఈవలి కొచ్చేశాడట! డబ్బు ఆడిటరు జేబులోకి వెళ్ళిపోయింది. లెక్క లన్నీ 'ఓ.కే!' అయిపోయాయి. ప్రెసిడెంటు గారు విందులతో నత్కరించారు. టికెట్టు కొనిపెట్టి బస్సెక్కించిన రామలింగం దారిలోనే మా ఇంటికి వచ్చి ముసిముసి నవ్వులతోనే నా మూర్ఖత్వానికి గిలిగింతలు పెట్టాడు.

వారం వది రోజుల దాకా ఈ ఉదంతం ఒక వ్యాకులంలా న న్నంటిపెట్టుకుని ఉండిపోయింది. 'నీతి లేని వాడు కోతి కంటే పాడు' అన్న మాటను శ్రీమన్నారాయణ విని ఉండడా? అన్యాయంగా గడించిన డబ్బు మనశ్శాంతికి చిచ్చు పెట్టక మానదని అతడి అంతరాత్మ అతడికి చెప్పి ఉండదా? ఎంత నంపాదించినా వట్టెడు మెతుకులే గానీ, మెరుగు బంగారం తినే మొనగాడు లే డని అతడికి తెలిసి ఉండదా? అయితే తెలిసి తెలిసీ అత డీ పాడు వని ఎందుకు చేస్తున్నాడు? ప్రజల నుంచి పోగైన వంచాయతీ నిధి మళ్ళీ ఆ ప్రజల నంక్షేమానికే వినియోగం కావడం నబబు. దాన్ని ప్రత్యేక వ్యక్తులు కాజేయడ మంటే ప్రజల రక్తాన్ని తాగడమే కదా! ఒకసారి నరమాంసానికి అలవాటు వడిన పెద్దపులి మళ్ళీ జన్మలో ఆ అలవాటును మానుకుంటుందా?

తా నొక గొప్ప దేశంలో పుట్టా డనీ, దాని కొక మహోజ్వల నంస్కృతి ఉండి ఏడ్చిందనీ, దానికి తాను వారనుడనీ స్పృహ లేకపోతే పోయింది - శ్రీమన్నారాయణ బరితెగించి పులుల రాజ్యంలో పౌరనత్వం పుచ్చుకున్నందుకు నేను తలవంచుకున్నాను.

ఇరవై ఏళ్ల తర్వాత మళ్ళీ ఇన్నాళ్ల కిన్నాళ్లకు వనిగట్టుకుని శ్రీమన్నారాయణను వెతుక్కుంటూ వెళ్లవలసిన వని వడింది. నా అవనరం అలాంటిది. ఏది ఏమైనా అతడు గొప్ప ప్రయోజకుడు! ఎదుటి వ్యక్తి చేతిలో మోనపోకుండా నాకు వరిపూర్ణమైన న్యాయం చేకూర్చగల నత్తా అతడి కుంది. ఏం చేయాలి మరి! తప్పింది కాదు.

శ్రీమన్నారాయణ ఉద్యోగంలో చేరిన కొత్తలో నే నప్పుడప్పుడూ అతడి దగ్గరకి వెళ్తొస్తూండేవాణ్ణి. అప్పట్లో అద్దె ఇళ్లలోనే అతడి కాపురం. ఆ పైన కమలానగర్ కాలనీలో న్వంత ఇల్లు కట్టుకున్నా డని తెలిసింది. ఆ మాటకు నరైన అర్థ మేమిటో తెలియదు గానీ, కమలానగర్ ప్రాంతాన్ని 'పోష్ ఏరియా'

## ఐన్‌స్టీన్‌కి అమ్మగారు!



చిన్నారి చంటిపాప
అబ్బో! భలే గడుగ్గాయి
ఆకాశం ఎత్తు ఎంత బాబాయ్!
ఆవల నుండి కెరటాల్ని
ఎవరు తోస్తున్నారు అన్నాయ్?
పాప వేసే చిక్కు ప్రశ్నలు
ఐన్‌స్టీన్ తలపైన బొప్పిలు
ఎవరైనా లెఖ్ఖించాలి ఆకాశంలో చుక్కలు
లిఖించాలి అభినవ అణు బుక్కులు
సమాధానం మాట దేవు డెరుగు
పాపకి ప్రక్కగా జరుగు
దండలు కట్టుకొని నిలబడు
లక్క పిడతల ఆటలోనే
ఎంచక్కా ఆకాశాన్ని వంట
వండి వార్చేస్తుంది ఆట ఇంట
సముద్రాన్ని చిలకరించి
సమంగా అందరికీ వడ్డించేస్తుంది
తిరగల్లో చీకట్లను
పిండి పిండిగా విసిరి
నవ్వుల వెన్నెల విరబూస్తుంది
అబ్బో! పాప అంటే ఎవ రనుకున్నారు?
మహనీయుడు గోర్కీకి గురువుగారు
ఐన్‌స్టీన్‌కి అమ్మగారు

**విరియాల లక్ష్మీపతి**

అంటూంటారు. అక్కడ శ్రీమన్నారాయణ ఇల్లు కూడా మానవ నిర్మాణంలాగా, అల్లా ఉద్దీన్ దీపం వల్ల రూపొందిన మాయా మందిరంలా ఉంటుం దని చెప్పుకోవడం కూడా విన్నాను. బస్ స్టేషన్‌కు చాలా దూరమైపోవడం వల్ల అతణ్ణి తన స్వగృహంలో కలుసుకోవడం నాకు కుదరకపోయింది. ఈసారి కూడా అంత దూరం వెళ్లడానికి పాలుమారి, మొదట అతడు పనిచేసే ఆఫీసుకె వెళ్లాను. అతడి కుర్చీ ఖాళీగా ఉంది. వాకబు చేయగా అటెండరు చెప్పాడు -

"ఆఫీసుకు రావడం అరుదండీ! హమేషా క్యాంపులకు వెళ్లిపోతూంటారు. ఊళ్లో ఉంటే మాత్రం సాయంకాలాల్లో తప్పకుండా ఫైనాన్స్ కార్పొరేషన్లో ఉంటారు. ఇక్కడికి దగ్గరే! మల్లవరం కాలనీలో 'చింతామణి అపార్ట్‌మెంట్స్' అని ఉన్నాయి. అందులో రెండో అంతస్తులోనే కార్పొరేషను ఆఫీసు."

కార్పొరేషను ఆఫీసంటే ఓ గది మాత్రమే. ఒక ఇనప్పెట్టె, ఒక బీరువా, ఒక ముసలి గుమాస్తా, ఓ నౌకరు కుర్రాడు - ఈ హంగుల మధ్య సుఖాసనంలో కూర్చున్న శ్రీమన్నారాయణ "రండి, సార్! రండి! ఎంతకాలాని కెంతకాలానికి!" అంటూ సాదరంగానే పలకరించాడు. వెంటనే కుర్రాణ్ణి పంపించి కాఫీ కూడా తెప్పించాడు. తన ప్రవర్తనలో నా కేమైనా ఎబ్బెట్టుతనం కనిపించిపోతుందేమో నన్న కించపాటుతో సంజాయిషీలా ఉపక్రమించాడు.

**వల్లె** కప్పుడు వెళ్లినా ధర్మయ్య ఇంట్లోనే నా బస. "శానా కాలాని కొస్తిరి గదన్నా! రండి రండి! మజ్జిగ పుచ్చుకోండి" అంది చంద్రమ్మక్క. 'మజ్జిగ పుచ్చుకుంటారా, కాఫీ పుచ్చుకుంటారా?' అని అడగటం ఆ ఇంటి సంప్రదాయం కాదు. వెళ్లిన వేళ కేది ఉంటే అది తెచ్చి ఇవ్వడమే. ధర్మయ్య ఇంట్లో లేడు. జనప వీధిలో బోరింగ్ వెల్ కోసం డ్రిల్లింగ్ జరుగుతుంటే అక్క డున్నా డని చెప్పింది చంద్రమ్మక్క.

వయసులో నా కంటే పెద్దది గనుక ఆమెను నేను 'చంద్రమ్మక్క' అనడం సబబే. కానీ నన్ను అన్నగా సంబోధించడం ఆమెకు నా పట్ల గల గౌరవానికి గుర్తు.

డ్రిల్లింగ్ జరిగే చోట గారడీ ప్రదర్శనం తిలకించడం కోసం మూగినట్టుగా చుట్టూరా గోడ పెట్టినట్టు జనం మూగిపోయారు. కొందరు మట్టి మిద్దెలపై కెక్కారు. కొందరు చెట్ల కొమ్మల్లో తిష్ఠ వేశారు. డ్రిల్లింగ్ మిషన్ చెవి గూబ లదిరేటట్టుగా రొద చేస్తోంది. ఎండు దుమ్ము, మెత్తటి దుమ్ము, తేమ దుమ్ము, బురద నీరు - ఈ దృశ్యాలన్నీ దాటిన తర్వాత ఇప్పటి కింకా కొంచెం మురికి మురికిగానే జలధారలు చిమ్మనగ్రోవితో చిమ్మినట్టు పై కెగిరి కిందకు వాలుతున్నాయి. అక్క డక్కడా బురద దాగు లంటుకున్న దుస్తులతో దాదాపుగా తడిసిపోయినట్టున్న శరీరంతో అక్క డొకచోట రొచ్చులో నిలబడి ధర్మయ్య ఆ మురికి నీటిని దోసిలి నిండుగా పట్టుకుంటున్నాడు. సూర్యోదయ వేళ ప్రొద్దుతిరుగుడు పువ్వులా అతడి ముఖం వెలిగిపోతోంది. ఒంటిపై చొక్కాలు లేని, లేదా చిరిగిపోయిన చొక్కాలు, నిక్కర్లు తొడుక్కున్న కుర్రాళ్లు కొందరు ఆయన చుట్టూ చిందులేస్తూ ఆ రొంపి రొచ్చులోనే ఆనంద తాండవం చేస్తున్నారు.

జనాన్ని తోసుకుంటూ ముందుకు వెళ్లిన నేను, "ఇదిగో, చంద్రయ్యా! ఏమి టా పని? మురికి నీటిలో తడుస్తారా ఎవరైనా?" అని కేకలు వేశాను.

నా వైపు చూశాడే గానీ హెచ్చరికను వినిపించుకున్నట్టు లేదు. "పడింది, నీళ్లు పడింది!" అంటూ అరిచా డతను.

డ్రిల్లింగ్ సాధనం నూట ఇరవై అడుగుల దాకా దిగి, ఇక నీటికి ఢోకా లేదని తేలిన తర్వాత వీధి పొడుగునా పారుతున్న బురద నీటిలో కాళ్లీడ్చుకుంటూ అతడు ఇంటికొచ్చాడు.


అప్పటికి కావలసి నన్ని కారాలు, మిరియాలు నూరి పెట్టుకుని భర్త కోసం వేచి చూస్తోంది చంద్రమ్మక్క.

"ఏమన్నా చూస్తిరా, ఇదీ వరస! ఈయన కెండ్లొచ్చినాయే గానీ, పసితనం మాత్రం పోలా. వా నొస్తే ఆనందం. మామిడి చెట్టు చిగురేస్తే పరమానందం. వరి పైరు ఎన్నుబోతే బ్రమ్మానందం. పొద్దు పొడిస్తే, పొద్దు బోతే ఏదో ఒక పంగమాలిన పని చెయ్యకపోతే తినిం దరగదు. రాత్రి మానానికి రాత్రి మంచం పైన కట్టె వాల్చి ఉంటే ఒట్టు. ఏం చేసిందీ చెప్పినాడా?"

"ఏదీ, ఆ ప్రసక్తే రాలేదే!" అన్నాను విస్తుపోతూ.

"చెప్పడులే! చెప్పే బాపతు కాదు. ఊరి ముందర మట్టి బాట కడ్డంగా కన్నికలవాగు పోతాది గదా! అది ఆరు నెల్లప్పు డెప్పుడో బాటను కోసేసింది. ఇసుక మేటేసేసింది. బండి రావాలన్నా పోవాలన్నా ఇబ్బందిగా ఉంది. పదిమంది చేరి తొయ్యాల్సిందే! అందును గురించి అనుకునే నాథుడే లేకపోయె. నిన్నటి సాయంత్రానికి బోరింగుబాయి ఎయ్యడాని కని లారీ వస్తాదని తెలిసిందో, లేదో ఈయనకు శివ మొచ్చేసిం దనుకోండి! అందుకు తోడుగా పున్నమి నాలుగు నాళ్లల్లో ఉందేమో, పుచ్చపువ్వు మాదిరిగా ఎన్నె లొకటుండిపోయె. ఇం కడగాల్నా! ఇరవై ముప్పై మందిని తోలుకోని, పారలు, గడ్డపారలు ఎత్తించుకోని ఈయన పెద్ద మేస్త్రీ మాదిరి పనిలో దిగినాడు. ఇసుక తియ్యడం, గుండ్లు తొయ్యడం, బండలు పరచడం - ఇదంతా అయ్యేటప్పటికి రాత్రి ఏ జామయిందో, ఏమో! ఇక్కడ ఈ బ్రిడ్జీ తయారైందో, లేదో - అంతలో ఆ లారీ కూడా వచ్చి చేరిపోయింది. ఇక చూసుకో తమాషా! దాంతో గూడా ఈయన అదే పోక! ఇప్పటికైనా అక్కడ నీళ్ళు పడింది గాబట్టి ఇంటి సంగతి జ్ఞాపకమొచ్చింది గానీ, లేకపోతే అంతే సంగతులు!"

ధర్మయ్య ఆ మాట లేవీ చెవిలో వేసుకున్నట్టు లేదు. 'నీ మాట నీదే నా బాట నాదే' నన్నట్టు తన పాటుకు తాను వెళ్లి పెరట్లో స్నానం చేసి వచ్చాడు. చంద్రమ్మక్క భోజనం వడ్డించింది. అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావించేవాడు ఎంత ఆప్యాయంగా నైతే భోజనం చేయగలడో నా కప్పుడు ధర్మయ్యను చూస్తుంటే తెలిసొచ్చింది.





"నిన్న నందేళప్పుడో తిన్న తిండి! ప్రొద్దున చద్దన్నం తినే తీరిక గూడా లేకపోను. చూస్తిరా, అన్నా! ఆకలెట్లా దంచేస్తా ఉందో!" అంది చంద్రమ్మక్క.

"అదేంది? కాఫీ పెట్టి పంపిస్తివి గదా!" తప్పు సవరించాడు ధర్మయ్య.

"పరవాలేదే! ఆ విషయమైనా గ్నాపక ముంది." ముక్తాయించింది చంద్రమ్మక్క.

భోజనానంతరం నాకు నవారు మంచం వాల్చాడు ధర్మయ్య. తాను నులకమంచంలో పడుకున్నాడు. పడుకున్న కాసేపటికే నిద్ర ఉప్పెనలా వచ్చి అతణ్ణి ముంచేసింది. పిల్లలు బడికి వెళ్లా రేమో ఆ ఇంట్లో అలికిడి లేదు. భోజన కార్యం నిర్వర్తించిన చంద్రమ్మక్క మిగిలిన పను లేవో కోడలి కప్పగించి "కడగొట్టు బిడ్డకు పెండ్లి తలపెట్టలేదా, అన్నా?" అంటూ నడవాలోకి వచ్చింది.

"చెయ్యాలమ్మా! డబ్బు ల్లేవు. పట్నంలో ఇంటి జాగా అమ్మేద్దా మంటే అందు కిది సమయం కా దని తేలిపోయింది. పొలం బేరానికి పెట్టాలని చూస్తున్నా. నిద్ర లేచాక ధర్మయ్యతో మాట్లాడాలి" అన్నాను.

"సరేలే! మీకూ వేపకాయంత వెర్రి ఉన్నట్టే ఉంది. మీ రిస్తే మాత్రం కొనే వా రుండొద్దూ? నేలను నమ్ముకున్నోళ్ల బతుకు లెట్లా ఉండేదీ మీకు తెలియదు. మా సంగతే చూడండి - తెల్లారినప్పటి నుంచీ సత్తెం పొలంలో బాయి దగ్గర్నే ఉన్నాడు. కరెంటు ఉండడమే అపురూపం. ఒకవేళ వచ్చింది బో, లో-వోల్టేజీ వల్ల మోటారు నీళ్లెత్తేదే అనుమానం. ఎట్లాగైనా చెరుకు తోటకు తడెయ్యాలని మా వాడి ఆరాటం. పడే కష్టానికీ, గిట్టుబాటుకూ పొంతన లేకపోయినాక ఎందుకొచ్చిన సేద్యాలు చెప్పండి!"

"ఏమోనమ్మా! పొలం కౌలుకు చేసే రైతుల్నే అడిగి చూడాలి. జలాధారం లేకపోయిందా, వాళ్లు పదెకరాలకు గాను పది బస్తాల వేరుశనక్కాయ లిస్తే బ్రహ్మాండం. ఎరువు వెయ్యరు. సరిగ్గా దుక్కి చెయ్యరు. అదే తమ స్వంత పొలమైతే అక్కరగా చేసుకుంటారు గదా! ఎకరాకు ఏడేనిమిది వే లొచ్చినా చాలు, నాకు తెగ నమ్మెయ్యా లనే ఉంది. అమ్మాయి కా శుభకార్యం గనుక చేసేస్తే నా అంతటి ధన్యు డింకొక డుండడు" అంటూ నా సొద నేను వెళ్లబోసుకున్నాను.

స్తంభానికి చేరగిలబడి కూర్చున్న చంద్రమ్మక్క స్వగతంలా తన ఆత్మ ఘోషను బయటపెట్టుకోసాగింది.

"ఏమో లెండి! మీరు పుణ్యాత్ములు గనక కంభాలమిట్టలో ఉండిపోతిరి. పట్నంలో బాగా ఉంది గనుక ఇల్లు గట్టుకుని అక్కడ చేరిపోయినా చేరిపోగలరు. మా బతు కట్లా గాదే! మేము వల్లెలో చిక్కుబడిపోతిమి. మా చినబాబు సత్తెం కూడా ఏదో వాడి చదువుకు దగిన ఉద్యోగం దొరికుంటే రెక్కలు గట్టుకుని ఎగిరిపోయేవాడే! పావం, వా డా అదురుష్టం అడిగి రాకపోయె. ఇక్కడ బాగా వానలు కురిసి ఏడాదికి రెండు ఫలితాలు పండే దెప్పుడో నాలుగైదేండ్ల కొకసారే! ఒక ఏడు మొదటి పంట మాత్రమే పడి రెండోదానికి నీ ళ్లందకపోతే ఇంకొక ఏడు మొదటి పంటకే నీ ళ్లందకపోతే, ఆ పై యే డొచ్చేటప్పటికి తాగే నీటికి కూడా ఎద్దడైపోతే - మా బతుకు లీ మాదిరిగానే వెళ్లమారిపోతున్నాయి. నేను కొత్త కోడల్నిగా వచ్చినప్పుడు ఈ ఊళ్లో నూట యాభై కుటుంబరా లుండేవి. ఇప్పు డొక నూరైనా ఉన్నాయో, లేవో! మరీ సన్న రైతులు పని పాటుల వాళ్లు పొట్ట చేతబట్టుకుని పట్నాలకో,

ఫ్యాక్టరీలకో వెళ్లిపోయిరి."

"అయినా పొల మమ్మాలంటే ధర్మయ్య ఏమంటాడో నని నా కనుమానంగానే ఉంది" అంటూ సందేహం వెలిబుచ్చాను.

"అయ్యో రాత! ఆయన మాట పాటిస్తే ఇక మీ పని అయినట్లే! మీకు తెలీదేమో - ఆయన కీ చుట్టుపక్కల పిచ్చి ధర్మన్న అని పేరు బడిపోయింది. అయినా వాళ్ల దేం తప్పులెండి! మన పోకడ గూడా అట్లనే ఉంది."

"అప్పటికప్పుడు నేను చంద్రమ్మక్క మాటల్ని మ రేమంత సీరియస్‌గా తీసుకోలేదు. కానీ ఆనాటి సాయంకాలం ధర్మయ్య ప్రవర్తనను గమనిస్తుంటే ఆమె మాటల్ని పునశ్చరణ చేసుకోవలసి వచ్చింది. పొద్దు వాటారి ఎండ తీవ్రత బాగా తగ్గిన తర్వాత ధర్మయ్య నన్ను పొలం గట్ల వెంబడి, మామిడి తోపుల్లో లోదారుల వెంబడి నడిపించి ఊరి కీశాన్యంగా ప్రవహిస్తున్న ఏటి దగ్గరకు తీసుకెళ్లాడు. అక్క డొక ఇసుక తిన్నెపై కూచోమని అతడు కూడా నా ఎదుట కూర్చుని తటాలున నా చేతులు రెండింటినీ తన చేతుల్లోకి తీసుకున్నాడు. "అయ్యా, రాజశేఖరం! నేనే నీ దగ్గరకు రావల్సింది. ఇటీవల ఎలక్షన్లు జరిగినప్పటి నుంచీ అనుకుంటూనే ఉన్నా నా పనుల్లో నాకు తెమిలింది కాదు. నువ్వే ఇక్కడికి రావడం ఆడబోయిన తీర్థం ఎదురైనట్లుంది. నీ వల్ల ఒక సాయం జరగాలి. అది నువ్వు తప్పకుండా చేయగలిగిన సాయం" అన్నాడు గుక్కతిప్పుకోకుండా.


మంచి
ఆరోగ్యానికి
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
పూలబాట!
త్వరలో...


ఎలక్షన్లు ... ఆడబోయిన తీర్థం ... తప్పకుండా చేయగలిగిన సాయం ... అన్వయం లేకుండా అతడు విడివిడిగా ఏవో వాక్యాలు పలికినట్లే తోచింది నాకు. దిగాలు పడిపోయి అతని ముఖంలోకి పరిశీలనగా చూశాను కూడా.

"ఎమ్మెల్యే నీరుకొండ రాఘవుల్ని నీకు బాగా తెలును గదూ!"

"మంచి మాటే! కంభాలమిట్టవాడే కదా! హైస్కూల్లో నా స్టూడెంటు. అతడితో ఏమైనా పనిబడిందా, ధర్మయ్యా!"

"నువ్వంటే అతనికి భయం, భక్తీ, వినయం, విధేయతా అన్నీ ఉన్నా యని విన్నాను."

ధర్మయ్య కీ అభిప్రాయం కలగడానికి హేతువైన సంఘటన నా కప్పుడు జ్ఞప్తికి వచ్చింది. నీరుకొండ రాఘవులు ఎన్నికల్లో నెగ్గినప్పుడు స్వస్థలంలో అతడి కొక అభినందన సభ ఏర్పాటైంది. దాని కొక ప్రేక్షకుడిగా వెళ్లిన అపరాధం నాది. రాఘవులు వేదిక పైకి ఎక్కబోతూ, సభాసదుల్లో నే నుండటం గుర్తించి 'సభలో మా గురువుగా రున్నారు. ఆయనకు పాదాభివందనం చేయాలి' అంటూ నా వైపుకు రాబోయారు. "నాయనా, రాఘవులూ! పట్టి నమస్కార బాణం చాలు. నా పాదాలు నాకే ఉండనీ" అంటూ నేను గింజుకున్నాను. బహుశా ఈ సన్నివేశాన్ని ఎవరో ధర్మయ్యకు రసవత్తరంగా వర్ణించి చెప్పినట్లున్నారు.

"మనల్ని గురించి మనకే పూర్తిగా తెలియదు. ఇక ఎదుటి వాణ్ణి గురించి ఏం చెప్పగలం, ధర్మయ్యా! రాఘవులు మంచివాడే. మాటల్లో, చేతల్లో భక్తిభావం చాలా ఉన్నట్లే కనిపిస్తుంది. కానీ మనసులో ఉందో, లేదో" అన్నాను నేను - ఎందుకైనా మంచిదని కొంచెం ముందు జాగ్రత్త తీసుకుంటూ.

"ఏం చెయ్యమంటారు, సార్! ఏ పనిలోనైనా దిగనే కూడదు. దిగామంటే ఆ దింక మనలను వదిలిపెట్టదు. నలుగురు స్నేహితులు చేరి న న్నీ ఊబిలో దించేశారు. ఏం లేదు, నన్ను అయిదో పార్టనర్‌గా ఉండిపొమ్మన్నారు. నేను ప్రభుత్వోద్యోగినైపోయాను కదా! సాధ్యం కాదన్నాను. పోనీ, పార్టనర్‌షిప్ నీ భార్య పేరిట ఉండిపోతుంది లెమ్మన్నారు. చాలని దానికి ఆమెకు మేనేజింగ్ పార్టనర్ అన్న కితాబు కూడా తగిలించారు. ఇక చూసుకోండి, నేను ఊబిలో దిగబడిన దున్ననైపోయాను."

"అయ్యో పాపం! పని ఎక్కువగా ఉంటుందా?" అని నేను సానుభూతి ప్రకటించాను.

"పని ఎక్కువే ననుకోండి! కానీ ప్రజలకు సేవ చేస్తున్నా నన్నదే తృప్తి. మంచి ఆసామి ఎవరైనా 'ష్యూరిటీ' ఇస్తే చాలు. మే మెంత అప్పైనా ఇవ్వడానికి వెనుకాడం. వెయ్యి రూపాయ లిస్తా మనుకోండి, రోజుకు పది చొప్పున వంద రోజుల్లో నింపాదిగా వసూలు చేసుకుంటాం. ఇక్కడ అప్పు పుట్టడం సులభం. వసూలు చేయడమే పెద్ద బాదరబందీ!"

"కానీ నేను విన్నది అబద్ధం కాకపోతే ఫైనాన్స్ కార్పొరేషన్లలో వెయ్యికి గాను మీ రిచ్చేది తొమ్మిది వందలే నట కదూ!" అంటూ నేను అడ్డు తగిలాను, ఉండబట్టలేక.

"మరెట్లాగండీ! కాలికి బలపం కట్టుకున్నట్టుగా ప్రతిరోజూ వా ళ్లెక్కడుంటే అక్కడికి వెళ్లి రావాలి కదా! నాలుగు దిక్కులకూ నలుగు రున్నారు. వాళ్లకు మేము జీతభత్యాలు చెల్లించుకోవాల్సిన పన్లేదా?"

అప్పటికి గంట ఎనిమిదిన్నర కావచ్చింది. డైలీ కలెక్షన్లకు వెళ్లిన ఉద్యోగులు ఒక్కొక్కరే తిరిగి రాసాగారు. ఉబ్బిన తోలు సంచిలో నుంచి వాళ్లు ముసలాయన ఎదుట టేబులు పైన పదిలంగా డబ్బులు కుమ్మరిస్తూ వచ్చిన దృశ్యం మరపురానిది. బ్యాంకులో నుంచి బయటకు వచ్చే సరికొత్త కరెన్సీ నోట్లు పై తరగతి వాళ్ల వైభవాలకు దోహద క్రియలు నిర్వర్తించి, మధ్యతరగతి వాళ్ల జీవితావసరాలకు తోడ్పడి, కింది తరగతి వాళ్ల కష్టనష్టాలను చవి చూసి ఒక నిండైన ఆవర్తాన్ని ముగించుకున్నాక ఆఖరు కిలా ఫైనాన్స్ కార్పొరేషన్లకు చేరుకుంటాయేమో ననిపించింది. మట్టి మోసే కూలీల బనీన్లలా మాసిపోయినవీ, మురికివాడల గుడిసెలపైన కప్పుకునే ప్లాస్టిక్ కాగితాల్లా చిరిగిపోయినవీ, కటిక నేల పైన పడుకునే వాళ్ల దుస్తుల్లా నలిగిపోయినవీ, ముసలి పగ్గు శరీరంలా ముడతలు పడినవీ అయిన ఆ పాత నోట్లను కార్పొరేషన్ ఉద్యోగులు వివిధ వర్గాల క్రింద విభజించి, కట్టలుగా కట్టి, ట్రేలో పడేస్తుంటే, పునర్జన్మ ఎత్తడానికి ముందుగా అవి ప్రాయోపవేశానికి సిద్ధమవుతున్నట్లే ఉన్నాయి.

అవసాన దశకు చేరుకుని ఆఖరుకు చచ్చినా సరే, వాటికి ప్రాణప్రతిష్ఠ చేసి, పునర్జన్మను ప్రసాదించి, ఊర్ధ్వ లోకాలకు పంపగల మాయల మాంత్రికుడిలా శ్రీమన్నారాయణ ఆ నోట్ల నీరస విన్యాసాలను తిలకిస్తున్నాడు.

"చెప్పండి, సార్! ఏదో పని మీదనే వచ్చినట్లున్నారు. అవును కదూ!" అంటున్నా డతను.

నేను వెళ్లిన పనిని గురించిన వివరా లన్నీ తెలియజేశాను. ఇంటి జాగా అమ్మేస్తున్నా నని తెలిసినప్పుడు శ్రీమన్నారాయణ కళ్లల్లో ఆశ్చర్యం తొంగి చూసింది. జాగా ఎక్కడున్నదీ, ఏ రేటుకు కొన్నదీ అడిగి తెలుసుకున్నాడు. పదిపదిహేను నిముషాల దాకా ఆలోచిస్తూ ఉండిపోయాక మెల్లగా ప్రారంభించి, స్వగతంలా కొనసాగించాడు. "ఎక్కడుం దది? పాత మునిసిపాలిటీ ఆఫీసు వెనుకవైపున, రసూల్‌బాబు దర్గాకు తూర్పుగా ఉన్న బీడులోనా? అప్పుడు బీడేమో గానీ ఇప్పుడు చెదురు మదురుగా ఇళ్లున్నాయిలెండి! విస్తీర్ణ మెంతన్నారు? డెబ్బై అయిదు ఇంటూ అరవయ్యా? బాగుంది! అప్పుడు మీరు కొనడం పదిహేను వేలు. పాతికేళ్ల

క్రితం కదా! అయిదు రెట్లు పెరిగి ఉంటుం దనుకుందాం. డెబ్బై అయిదు. ఏం, సార్! మీ అమ్మాయి పెళ్ళికి ఆ మాత్ర డబ్బు సరిపోతుందా?"

"బొటాబొటీగా సరిపోవచ్చు. కానీ పెళ్లయ్యాక కూడా పట్టె మంచ మనీ, బీరువా అనీ, పాత్ర సామాన్లనీ ఏవో లాంఛనా లుంటాయి కదా! చేతిలో ఒక లక్ష ఉంటే గానీ గట్టున పడలేను."

శ్రీమన్నారాయణ మళ్లీ కాసేపు ఆలోచిస్తూ ఉండిపోయి, "అయితే ఒక పని చేయండి" అన్నాడు.

"చెప్పు" అన్నాను.

"మీ కభ్యంతరం లేకపోతే డెబ్బై అయిదు వేలకు రిజిస్టరు చేసి ఇవ్వండి. లక్ష రూపాయలు తీసుకెళ్లండి. హెచ్చు పైకం మీకు వీలైనప్పుడే తిరిగి ఇవ్వొచ్చు."

"ఏమిటీ, బాబూ! స్థలం నువ్వే కొనుక్కుంటావా?" అన్నాను నేను ఆశ్చర్యపడిపోతూ.

"నా కేమంత ఆసక్తి లేదులెండి! కానీ మీరు వెళ్లి వెళ్లి ఎవరి బుట్టలోనైనా పడిపోతా రేమో నని. మీరు వారం రోజులు ముందుగా ఉత్తరం రాయండి. నేను డబ్బు సర్ది ఉంచుతాను. మీ రొచ్చేశారంటే అంతా కొన్ని గంటల పని."

అనుకున్న పని ఇంత సునాయాసంగా నెరవేరినందుకు నాకు మహదానంద మయిపోయింది. మంచివాళ్లో, చెడ్డవాళ్లో లోకంలో సమయ సంజీవులలాంటి వాళ్లు కొంద రుండటం ఎంతో మేలు. శ్రీమన్నారాయణ ఆఫీసు కుర్రాణ్ణి నా వెంట పంపించి హోటల్లో భోజనం ఏర్పాటు చేయించాడు. ఫోను చేసి అక్కడే ఓ గది కూడా ఇప్పించాడు. సుష్టుగా భోం చేసి ప్రపంచంలో ఇంకా కొంత మంచితనం, ఒక్కింత గురుభక్తి, పెద్దల పట్ల ఒకించుక వినయ విధేయతలు మిగిలి ఉన్నా యన్న సంతృప్తితో పరవశిస్తూ రిసెప్షన్ కౌంటరు ముందు సోఫాలో కూర్చున్నాను.

"ఏం, సార్! ఇంకా పడుకోలేదా?" ఉండి ఉండీ కౌంటరులో కూర్చున్న గుమాస్తా పలకరించాడు.

"పరవాలేదు. పడుకుంటాను. ఆలస్యంగా పడుకోవటమే అలవాటు" అన్నాను.

"ఇందాక మీ అకామిడేషన్ కోసం ఫోను చేశాడే - శ్రీమన్నారాయణగారు, ఆయ నేమవుతా రండీ మీకు? బంధువా?"

"బంధు వేం కాదు. శిష్యుడు. కంభాలమిట్ట హైస్కూల్లో నా దగ్గర చదువుకున్నాడు" అన్నాను.

కుర్చీలో కూర్చున్న గుమాస్తా నడుము పైకెత్తి, చేతులు జోడించి వినయం ఉట్టిపడే ముఖభంగిమతో "మాష్టారు గారూ! నమస్కార మండీ!" అన్నాడు.

అసందర్భమైన ఈ గౌరవ ప్రదర్శనానికి కారణ మేమిటో స్ఫురించక "ఇప్పు డెందుకు, నాయనా, నమస్కారం?" అంటూ తెల్లబోయాను.

"అదేమిటీ, సార్! అలాంటి శిష్యుడికి గురువైనందుకు మీ కొన్ని నమస్కారాలైనా పెట్టొచ్చు. ఈ టౌను హోల్ మొత్తంపై అలాంటివాణ్ణి ఇం కొకణ్ణి చూపించగలమా? ఆహా, ఏం బుర్ర! ఏం బుర్ర! మానవ రూపంలో ఉన్న కంప్యూటరే కదండీ! ఆఫీసులోనైనా ఆఫీసర్లందరూ అతణ్ణి అనుసరించి నడుచుకోవలసిందే కదా! ఇక క్యాంపులకు వెళ్లా డంటే తీర్థయాత్రే! పోగా, ఫైనాన్స్ కార్పొరేషనంటూ ఒక టుందంటే అది డబ్బు కాసే చెట్టు కింద నిల్చుని కొమ్మల్ని అలా అలా దులుపుకోవడమే! రోజు కొక ఖాతా! ఇవన్నీ ఒక ఎత్తయితే, రియల్ ఎస్టేట్ బిజినెస్సుంది చూశారూ! అది మాత్రమే ఒక ఎత్తు. అది ఏకంగా ఏనుగు కుంభస్థలాన్ని కొట్టడమే ననుకోండి! మాటల చాతుర్యమో, లేక పరిస్థితులే అలా కలిసొస్తున్నాయో, కాక చేతిలో చెరిగిపోతులాంటి ధన రేఖే ఉందో - ఆ విషయం మాత్రం అంతుచిక్కడం లేదు కానీండి - ఈరోజు యాభైవేలకు కొన్న స్థలం ఇంకొక వారం రోజులు తిరిగే లోపల రెండు లక్షలకు అమ్మేయగలుగుతున్నా డంటే, ఆయన బుర్రను ఏ మనుకోవాలి? పాతిక లక్షలకు ఇన్స్యూర్ చేయించొచ్చునే దాన్ని!"

ఒకటి రెండు నిముషాల వరకు ఇంద్రియ జ్ఞానా లన్నీ స్తంభించిపోయినట్టు నేను స్తబ్ధుడినైపోయాను. ఎదుటి వ్యక్తి ఇలా బిగుసుకుపోవడం రిసెప్షన్ గుమాస్తాకు కూడా విడ్డూరంగానే తోచి, ఉండవచ్చు. అతడున్నూ నా వైపు అయోమయంగా చూస్తున్నాడు.

"ఏం, బాబూ! అతణ్ణి గురించిన వివరా లన్నీ బాగా తెలిసినట్టున్నాయే నీకు!" అన్నాను.

"భలేవారే! మీ రీ రోజు రాత్రి బస చేస్తున్న రూము ఎవరి దనుకున్నారు? బేరసారాలు, లావా దేవీలు వగైరా వగైరాలు జరిగే దక్కడే! ఇంట్లో జరగడానికి వీల్లేనివి కొన్ని ఉంటాయి కదండీ! అందుకోసమని! రూం నెంబరు 108 సంవత్సరంలో 365 రోజులూ ఆయన పేరు మీదనే ఉంటుంది."

ఆ రోజు రాత్రి నేను పడుకున్నానే గానీ ఎందుకో మెత్తని పరుపు కూడా సుఖప్రదం కాకపోయింది. కలత నిద్రలో కంపరం పుట్టించే కల లొచ్చాయి. తెల్లవారుజామున అయిదింటి కల్లా లేచి తాళం చెవి రిసెప్షన్ కౌంటరులో అప్పచెప్పి రోడ్డుపైకి వచ్చేశాను. నా కాళ్లు నన్ను అప్రయత్నంగా రెండు మూడు కిలోమీటర్ల దూరం నడిపించాయి. చివరి కెలాగో నే నీ పట్నానికి రావడానికి కారణభూతమైన నా ఇంటి జాగా దగ్గర నిలబడి ఉన్నాను. చివరి సారిగా అక్కడి కొచ్చి మూడు నాలుగే ళ్లయిందేమో. ఇప్పుడు దాని చుట్టూ ఇళ్లు లేచేశాయి. ఒకనాటి నిర్జన ప్రదేశం పక్కా కాలనీగా రూపొందే దిశలో వీలైనంత త్వరిత గతిలో పురోగమిస్తోంది.

దాదాపుగా నేను కొన్న రోజుల్లోనే ప్లాటు కొని ఈలోగా ఇల్లు కట్టేసి కాపురం చేరిపోయిన ఓ పెద్దమనిషి ఇంటి ముందరి కొచ్చి, "ఏమండీ! బాగున్నారా? ఏమిటి చూస్తున్నారు? ఇల్లు కట్టా లనుకుంటున్నారా?" అని పరామర్శించాడు.

"అదే తేలడం లేదండీ! ప్లా టమ్మేయడమా, ఇల్లు కట్టుకోవడమా అని ఆలోచిస్తున్నాను."

"ఏ పని చేయాలన్నా కొంచెం ముందూ, వెనుక ఆలోచించాలి మీరు! ఇక్కడ ఇండస్ట్రియల్ ఏరియాకు పునాది రాయి పడిం దన్నది ముఖ్యం. రేట్ల స్వరూపం అమాంతంగా మారిపోయింది. మీ దగ్గర డబ్బు లేదే అనుకోండి! పరవాలేదు. సగం ప్లాటమ్మినా ఇప్పటి ఖరీదు ఒకటిన్నర లక్ష. ఇంకొక యాభై వేలు పెట్టుకుంటే మిగిలిన స్థలంలో ముచ్చటైన మేడ కట్టుకోవచ్చు. రెండంతస్తులు కట్టి అద్దె కిచ్చేశా రంటే, మీ బాతు పెట్టబోయే వన్నీ బంగారు గుడ్లే!"

నోటితో మాట్లాడుతూ, నొసటితో వెక్కిరించేవాళ్లు కొందరుంటారు. అలాంటి భావం కనిపిస్తుందేమో నని పొరుగిం టాయన ముఖంలోకి పరిశీలనగా చూశాను. అదేం లేదు. పాపం, ఆయన చాలా సిన్సియర్‌గానే చెబుతున్నట్టున్నాడు.

అప్పటికి నేను పట్నంలో దిగి ఇంకా ఒక రోజు పూర్తి కాలేదు. కొన్ని వారాల తరబడీ ఆలోచించడానికి కావలసినన్ని అనుభవాలు ఆ స్వల్ప వ్యవధిలోనే నా కెదురయ్యాయి. చాలు. ఇంతకు మించిన అనుభవాలను జీర్ణించుకునే మానసిక స్థాయి నా కిప్పుడు లేదు.

** ** **

"ఉంటుందిలే! ఎందు కుండదు" అంటూ లేచి నిల్చున్నాడు ధర్మయ్య. భుజం క్రింద చెయ్యి వేసి నన్ను కూడా లేపి నిల్చోబెట్టాడు. "రా, చెబుతా" అంటూ పూనకం వచ్చిన వాడిలా ఏటి నానుకుని ఉన్న గుట్ట వైపు పరిగెత్తాడు. నా చెయ్యి అతడి చేతిలోనే ఉండిపోయింది. వదుల్చుకోవడం నా చేత కావడంలేదు. నేలపైన నడిచినంత సునాయాసంగానే అతడు గుట్టపైకి ఎక్కగలుగుతున్నాడు. నా కంటే పది పదిహేనేళ్ల పెద్దవాడు అలా నీళ్లు తాగినంత సులభంగా గుట్ట ఎక్కడం, ఎగశ్వాస దిగశ్వాసల ఉరవడితో ఉసురుసురైపోతూ నే నతణ్ణి వెంబడించడం చూస్తుంటే నా పరిస్థితి నాకే దయనీయంగా ఉంది. "పరవాలేదులే, వచ్చేశాము. ఇం కొంచెం దూరమే!"

నని బుజ్జగిస్తూ పావుగంట వ్యవధిలో న న్నతడు తీను కెళ్లి గుట్ట పైభాగాన నిల్పోబెట్టాడు.

అక్కడి నుంచి చూస్తే చుట్టూరా కొండలు. ఆ కొండల కైవారానికి అంచులుగా చిట్టడులు. లోపలికి వెళ్లిన కొద్దీ బలిసి ఏపుగా పెరిగిన చెట్లు. రొమ్ముగూడులో ఎముకల లాగా కొండల మధ్య గల అవకాశంలో కూడా అటూ ఇటూ వ్యాపించిన చిన్న కొండలు, గుట్టలు. మొత్తం పైన వడి లేచే వచ్చటి కెరటాల నముద్రంలా ఉం దా దృశ్యం.

"నాయనా, రాజశేఖరం! ఈ అడువు లన్నీ నేను చిన్నప్పటి నుంచి తిరిగినవే! ఇళ్లు కట్టుకోడానికి వనికొచ్చే వెదుళ్ల కోసం, పెళ్లిళ్లలో విస్తర్లుగా వనికొచ్చే తామరాకుల కోసం, కరువొస్తే ఆవులకు మేతగా వనికొచ్చే బోద కోసం, మనుమలకు తిండిగా వనికొచ్చే దేవదారాకు కోసం - ఇట్లా ఎన్నెన్నో వనుల పైన ఈ అడవుల్లో తిరగాల్సి వచ్చింది. రాత్రుల్లో దీపాలు పోయినా ఇంట్లో ఏ యే వస్తువు ఎక్కడ ఉందో మనకు తెలిసినట్లుగా ఈ అడవి గురించిన గుట్టు మట్లన్నీ నాకు తెలును. అదిగో పెద్ద పెద్ద మట్టి దిబ్బల్లా ఉన్నాయే అది నున్నప్పెంట. ఇదిగో ఈ గుట్టల మధ్య దిగుడు బావిలా ఉందే - ఇది సిగరాకుల కోన. అదిగో పొడుగ్గా చెట్లున్నాయే అది బూరగమంద. ఆ కొండపైన ఉడ్డగా మూడు గుండ్లున్నాయే అది ఎలుగొడ్డు గుహ. అయితే వాటితో మన కిప్పు డేం వని లేదు. మరి దేంతో వని అంటా వేమో! నాకు తెలునునయ్యా, రాజశేఖరం! ను వ్విప్పటికే నాకు మతి స్తిమితం లేదేమో నని అనుకుంటున్నావు.

"వరవాలేదు. వసివాడి నోటిలో నుంచి కూడా వరమ నత్యం ఒకటి బయట వడొచ్చు. పిచ్చివాడి చేష్ట కూడా లోకానికి ప్రయోజనకరం గావచ్చు. కానీ మనుమ లంత దూరం ఆలోచించరు. ఎవరి దాకానో ఎందుకు, నే నిప్పుడు చెప్పబోతున్నది వింటే నీకైనా నవ్వే రావచ్చు. ఆలస్యం చెయ్యకుండా వెంటనే న న్నొక పిచ్చి ఆస్పత్రికి రవాణా చెయ్యడం మంచి దని కూడా అనిపించొచ్చు. అయినా నరే, నేను చెప్పదలచుకున్నది చెప్పకుండా ఉండను. అంతా విన్న తర్వాత నువ్వు - 'నువ్వెంత, నీ చదువెంత? ను వ్వేమైనా ఇంజనీరువా, ఎవడి క్కావా లయ్యా నీ బోడి నలహాలు' అని తీసి పారెయొచ్చు. ఎవ రేమన్నా చెప్పడం నా బాధ్యత. ఈ మట్టిలో పుట్టినందుకు, ఈ మట్టిలో పెరిగినందుకు ఈ మట్టిలో కలిసిపోయే లోపల నేను నా మనసులోని మాటను లోకానికి బాహాటం చేయా లనుకున్నాను. అదిగో, తూర్పున ఆ చివర కనిపిస్తోంది చూశావా, దాన్ని గుండాల బయలు అడివి అంటారు. నడిచి వెళ్తే ఇక్కడి నుంచి మూడు గంటల ప్రయాణం. దానికి ఉత్తర, దక్షిణాలుగా రెండు కొండ లున్నాయే - రామగిరి, సోమగిరి అంటారులే - వాటిని కలిపేస్తూ రెండు ఫర్లాంగుల దూరం అడ్డ కట్ట వేస్తే అయిదారు మైళ్ల మేరకు నముద్రంలా నీళ్లు నిలుస్తాయి. గుండాల బయలు చెరువు నిండి మరవపోతే, ఆ నీళ్లు మొగిలి వాగులోకి వస్తాయి. అదిగో, మెలికలు తిరుగుతూ, నన్నగా సున్నపు చారికలా కనిపిస్తోందే - అదే మొగిలి వాగు. ఆ వాగు మూడు మైళ్ల దూరం ముందు కురికిన తర్వాత చెన్నరాయప్ప గండి గుండా బయటపడుతుంది. గోడ వెట్టినట్టుగా ఆ గుట్టల మధ్య ఒకచోట నూరు బారల మేరకు ఒక అగాధం ఉంది. అదే చెన్నరాయప్ప గండి. ఆ గండి గనక పూడ్చేస్తే వది వన్నెండు నిలువుల లోతున నీళ్లు నిలిచిపోతాయి. ఆ చెన్నరాయప్ప చెరువు కూడా నిండిందంటే, దాని కింద - ఇదిగో మన ఊళ్ల వైపున్న ఏడు చెరువులూ, వన్నెండు కుంటలూ నిండిపోతాయి. పై నీటిని తూముల గుండా వదిలిపెట్టి, గుండాల బయలు చెరువులో గానీ చెన్నరాయప్ప చెరువులో గానీ స్థిరంగా కొంత నీటిని నిలవపెట్టొచ్చు. అప్పుడు కింది వైపు చెరువుల్లోను, బావుల్లోనూ నీ ళ్లింకిపోవు. అర్ధాంతరంగా వంట లెండిపోవు. మన పాయకట్టులో వదిహేను వేల ఎకరాలు సుభిక్షంగా ఉండా లంటే ఇది చక్కని రాజ మార్గ మని నేను చెపుతున్నాను. నేను చెప్పడం వల్లనే ఈ యోచనకు గుర్తింపు రాకూడదని ఎవరైనా ఎందు కనుకోవాలి? నీ శిష్యుల్లో ఎందరో ఇంజనీ ర్లుంటారు. వాళ్లను పిలిపించి ప్లాను గీయిద్దాం. ఎం.ఎల్.ఏ.గారిని కలుద్దాం. నచ్చజెబుదాం. నువ్వూ, నేనే కాదులే! మన వెనుక ముప్పై అయిదు గ్రామాల జన ముంటారు."

నంధ్యా రాగం ప్రకృతి పైకి స్వర్ణ వరాగాలు వెదజల్లుతున్న ఆ చల్లటి వేళ ఒక డెబ్బై యేళ్ల వృద్ధుడి వాక్ప్రవాహం వల్ల నరనరాల్లో విద్యుత్తు లాంటి ఉత్తేజ మేదో ప్రవహించినట్టై నేను మంత్ర ముగ్ధునిలా నిశ్చలంగా కూర్చుండిపోయాను.

కలకలలాడే వల్లెలో జీవనోత్సాహాలు, వంట కాలువల ఒయ్యారాలు, ముంగారు వంటల సింగారాలు, ఫల వృక్షాల సొయగాలు, పువ్వుల వరిమళాలు, మందవ వనాల ఆహ్లాదాలు - వెరశీ ఒక మనోహర దృశ్యం నా కళ్లల్లో నడయాడసాగింది.

ఇంటికి వెళ్లాక చంద్రమ్మక్క న న్నడిగింది - "ఏ మన్నా! ఏమన్నా రాయన? పొలం అమ్మొద్దన్నారు గదూ?"

"అబ్బే, అలాంటి దేం చెప్పలే దమ్మా!" అన్నాను.

ఆ రోజు రాత్రి వడుకోవడానికి ముందుగా నే నొక నిర్ణయానికి వచ్చాను. ఎం.ఎల్.ఏ. రాఘవులతో గట్టిగా మాట్లాడాలి. గుండాల బయలు ప్రాజెక్టుకు రూవకల్పన జరిగితే ఈ ప్రాంతాల్లో రైతుకు వరువు పెరుగుతుంది. పొలానికి విలువ పెరుగుతుంది. నా భూ స్థితిని నేను తప్పనిసరిగా అమ్ముకోవలసి వచ్చినా ఎట్లాగైనా నా కోసమని రెండు మూ డెకరాలైనా అట్టిపెట్టుకోవాలి. అందులో చిన్న ఇల్లు, చుట్టూ చెట్లు, పైరు వచ్చలు. చరమ జీవితంలో దేవు డిచ్చిన గాలీ, వెల్తురూ, నీరూ స్వచ్ఛంగా దొరికే నదుపాయాల నుంచి వంచితుణ్ణి కాకూడదు. మురికి కాలవలతో, చెత్త డబ్బాలతో, పెంటకుప్పలతో నేను విసిగిపోయాను.

**కథాంతంలో** కొంత వివరణ: వరస్పర నంబంధం లేని రెండు వేర్వేరు ఉదంతాలు పేర్కొని, ఇది 'కథ' అంటే లాక్షణికుల మాట నరేనరి, పాఠకులు కూడా ఒప్పుకోరని నాకు తెలును. కథ ఒక 'పాయింటు' పైన్నే కేంద్రీకృతం కావాలన్నది స్థూలమైన కథా లక్షణం. అలా కాకపోవడం మన్నించరాని శిల్ప దోషం. వరవాలేదు. ఒకా నొక కథలోని శిల్ప దోషం వల్ల సాహిత్యానికి కలిగేసేది ఏదీ ఉండదు. జీవన శిల్పం నంగతి అలా కాదు. ఎవరి జీవన శిల్పమైతే వికృతంగా మారుతుందో, వారి వల్ల నమాజానికి నష్టం కలుగుతుంది. ఎంత వికృతంగా మారితే అంతటి అపారమైన నష్టం. అందు కొక హిట్లర్ సాక్షి. అందు కొక ఛార్లెస్ శోభారాజ్ సాక్షి. అందు కొక హర్షద్ మెహతా సాక్షి. అలా కాకుండా ప్రకృతి ధర్మాలకు అనుగుణ్యంగా జీవన శిల్పాన్ని మలుచుకున్న వాళ్లున్నా ఉండనే ఉంటారు. నంఘంలో వ్యవస్థను నిలిపేదీ, నమాజానికి మార్గదర్శనం చేసేదీ వీళ్లే. ఇందు కొక అబ్రహాం లింకన్ సాక్షి. ఇందు కొక గాంధీ మహాత్ముడు సాక్షి. ఇందు కొక మదర్ థెరెస్సా సాక్షి. వీరిలో ఒక తరహా వారి బలం పెరిగితే లోకానికి శోభ. ఇం కొక తరహా వారి బలం పెరిగితే లోకానికి క్షోభ.

ఈ కథలోనూ ఇద్దరు విభిన్న తరహా వ్యక్తులున్నా రనడం ప్రస్తుతాంశం. అయితే పూర్వార్థంలోని వ్యక్తి అత్యంత నహజ పాత్రుడుగానూ, ఉత్తరార్థంలోని వ్యక్తి వట్టి కల్పిత పాత్రగానూ తోచే అవకాశం లేకపోలేదు. ప్రపంచంలో ప్రకృతి ధర్మం నన్నగిల్లి పోతున్న దనడానికి, వికృతి వైపరీత్యం పెచ్చు మీరిపోతున్న దనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. పోగా, సినిమాల్లోనే కాక, నమాజంలో కూడా రౌడీలు, వంచకులు, హంతకులే వీరులు గానూ, హీరోలు గానూ, ధర్మ నిరతులు, త్యాగధనులు, సేవాతత్పరులు చాదస్తులుగానూ, పిచ్చివాళ్లు గానూ చలామణీ అవుతూండడం మనకు విదితమే! సాహిత్యం నమాజానికి ప్రతిబింబం గనుక ఆ ధోరణులు ఈ కథలోనూ కొంతవరకు ప్రతిఫలించక తప్పలేదు. పోగా లాక్షణికులు శిల్ప దోషం ఆరోపిస్తా రన్న జంకు గొంకుల వల్ల కాదు గానీ, అభిమాన పాఠకుల నుంచీ మరీ దాచుకో గూడ దన్న ఏకైక కారణం వల్ల మాత్రమే, ఒక వాస్తవాన్ని బయటి పెడుతూ ఈ కథను ముగిస్తున్నాను. ఈ నత్యం కథలోని ముఖ్య పాత్రలు రెండింటికీ నంబంధించింది కావడం గమనార్హం. జననీ జనకుల్ని, జన్మస్థలాన్ని బొత్తిగా విస్మరించి, అవినీతికి, స్వార్థానికి దానుడైన వాడు గురువును టోపీలో వెయ్యడానికి మాత్రం వెనుదీస్తాడా? ధర్మయ్య ఇంట్లో పొరబాటు న్నయినా ఆ కులదీవకుడి ప్రసక్తి రాకపోవడానికి కారణం ఇదే! అ నత్కుమారుడు ఆ తండ్రి కొడుకే నంటే నమ్మడం కష్టమే! లోకంలో కొన్ని నత్యాలు నమ్మడానికి వీ ల్లేకుండానే ఉంటాయి మరి! ●